With a lot of thought, we will sow dolichos,
Do not fear uncle!

Thunders have clapped, Rain-bearing stars are out,
What shall we sow, dear niece?

Crops of the millet sisters,
we shall sow them, Uncle!
Crops of the millet sisters.

# #13 O Rachaa Gummadi

**Vocals:** M. Chandramma, Bidakanne Sammamma, Metlakunta Suryakala, Jeerlapalli Sathyamma | **Tabla:** Maaneppa

**ABOUT THE SONG:** *The song is a conversation between women in two neighbouring kingdoms ruled by two brothers -Kondanna and Anumanna. The woman from Anumanna's Kingdom talks about maize crop in her country and that it looks good. The woman from Kondanna's Kingdom goes on to narrate how various lands that were left fallow were tilled to grow a variety of crops, and how bountiful those harvests have been. The diversity of soils and lands in the song is a striking feature, especially since they are considered to be poor lands which are best left fallow. The song is also a great way to learn and teach the most suitable soil types for different crops. The local unit of measurement used in the song is 'puttedu' which roughly translates to 16 sacks.*

## Telugu Transcription

ఓ రచ్చ గుమ్మడి!
అనుమన్న దేశాన ఎట్లా వున్నాదే
ఓ రచ్చ గుమ్మడి!

ఓ రచ్చ గుమ్మడి!
మక్కెన్ను చూసిన సందం ఉన్నదే,
ఓ రచ్చ గుమ్మడి!

ఓ రచ్చ గుమ్మడి!
కొండన్న దేశాన ఎట్లా వున్నదే
ఓ రచ్చ గుమ్మడి !

ఓ రచ్చ గుమ్మడి!
కొండన్న దేశాన పాడేవడ్డాదే
ఓ రచ్చ గుమ్మడి!

ఓ రచ్చ గుమ్మడి
ఎటుగడ్డ దున్నేసి ఎర్ర జొన్న బెట్టె,
ఓ రచ్చ గుమ్మడి!

## English Transcription

**O Racha Gummadi,**
**Anumanna Desanna Etla Unnade,**
**O Racha Gummadi.**

**O Racha Gummadi,**
**Makkenlu Chuseena Sandhamunnade,**
**O Racha Gummadi.**

**O Racha Gummadi,**
**Kondanna Desanna Etla Unnade,**
**O Racha Gummadi.**

**O Racha Gummadi,**
**Kondanna Desanna Paade Baddadhe,**
**O Racha Gummadi.**

**O Racha Gummadi,**
**Eti Gadda Dunninchi Erra Jonna Pette,**
**O Racha Gummadi.**

ఓ రచ్చ గుమ్మడి!
ఎటుగడ్డ ఎర్ర జొన్న ఏడు పుట్లె పండే
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Eti Gadda Erra Jonna Edu Putle Pande,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
పట్టిగడ్డ దున్నేసి పచ్చజొన్న బెట్టె
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Pati Gadda Dunninchi Pacha Jonna Pette,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
పట్టిగడ్డ పచ్చజొన్న పది పుట్లె పండే
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Pati Gadda Pacha Jonna Padi Putle Pande,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
నుటిగడ్డ దున్నేసి నువ్వు చేనే బెట్టె
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Nuti Gadda Dunninchi Nuvvu Chene Pette,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
నుట్టిగడ్డ నువ్వు చేను నూరు పుట్లె పండే
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Nuti Gadda Nuvvu Chene Nooru Putlu Pande,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి
ఎటుగడ్డ దున్నేసి ఎర్ర జొన్న బెట్టె,
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Eti Gadda Dunninchi Erra Jonna Pette,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
ఎటుగడ్డ ఎర్ర జొన్న ఏడు పుట్లె పండే
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Eti Gadda Erra Jonna Edu Putle Pande,
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
రాళ్ళ గడ్డలు దున్ని రాగులే జల్లే,
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Rala Gaddalu Dunni Raagule Jalle
O Racha Gummadi.

ఓ రచ్చ గుమ్మడి!
గుంతలు దున్నిండు బుడొడ్లే చల్లే,
ఓ రచ్చ గుమ్మడి!

ఓ రచ్చ గుమ్మడి!
ఉసికె భూములు దున్ని ఉలవలే జల్లే,
ఓ రచ్చ గుమ్మడి!

ఓ రచ్చ గుమ్మడి!
గడ్డ భూములు దున్ని కొఱ్ఱలే జల్లే,
ఓ రచ్చ గుమ్మడి!

O Racha Gummadi,
Gunthalu Dunnindu Buddodle Jalle,
O Racha Gummadi.

O Racha Gummadi,
Usika Bhoomulu Dunni Ulavale Jalle,
O Racha Gummadi.

O Racha Gummadi,
Gadda Bhoomulu Dunni Korrale Jalle,
O Racha Gummadi.

## *English Translation*

O dear girl,
How is Anumanna's Kingdom?

O dear girl,
The corn cob looks beautiful!

O dear girl,
How is Kondanna's Kingdom?

O dear girl,
Kondanna's Kingdom was left fallow.

O dear girl,
The lake shores were tilled to sow Red Sorghum.

O dear girl!
The lake shores red jowar harvested seven puttedu* sacks of grain

O dear girl!
The dryland was tilled to sow Yellow jowar.

O dear girl!
The dryland yellow jowar harvest ten puttedu sacks of grains.

O dear girl!
The uplands have been tilled to sow sesame.

O dear girl!
The uplands sesame harvested hundred putted sacks of grain.

O dear girl,
The lake shores were tilled to sow Red Sorghum.

O dear girl!
The lake shores red jowar harvested seven putted sacks of grain

O dear girl!
The rocky ridges have been tilled to sow finger millet.

O dear girl!
The lowlands have been tilled to sow short rice.

O dear girl!
The sand soils have been tilled to grow horsegram.

O dear girl!
The ridge lands have been tilled to sow foxtail millet.

# #14 Raamanoyi Chennullaara

**Vocals:** Bidakanne Chandramma, B. Sammamma, M.Chandramma, Jeerlapalli Sathyamma, Cheelamamidi Lakshmamma, Edakulapally Swaroopamma

**ABOUT THE SONG:** *'Ramanoyi Chenullara' offers us a beautiful narration of a farm – the operations, the crops, the birds and the trees – throughout a crop season. It begins with the first clouds coming together, which has prompted farmers to come out with their implements and begin sowing. From there, the growth stages in a plant are beautifully described by the farmer, who is quite happy to see their crops grow, akin to their own children. After the panicle starts to show, the farmers sing how the farm has invited many birds and animals. At the end of the song, farmers sing about how the wood and branches of several trees around their farm were used to build makeshift shelters and fences for them to camp at the farm and protect the farm. The resourcefulness exhibited by farmers and their knowledge about tree diversity and their functions are worthy to note.*

## Telugu Transcription

రామనోయి చెన్నులారా,
నిన్న మొన్నటి వోలె మొగుల్లె చూసి,
రామనోయి చెన్నులారా

రామనోయి చెన్నులారా,
దున్నాక కామన్న జొన్న ఎద పెట్టె,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
ఎద వెట్టె జడిగాలు అవ్వే వేయ నూరే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా.
పైరొప్పే గుంటకులు ఆవ్వే పన్నెండే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
ముక్కు పుల్లలు వలె మునుము ఏర్పడే,
రామనోయి చెన్నులారా.

## English Transcription

**Raamonoyi Chenullara,**
**Ninna Monnati vale Mogulle Chusi,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara**
**Dunnaka Kaamanna Jonnedha Pette,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara,**
**Eda Bette Jadigalu Avi Veya Noore,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara,**
**Pairoppe Guntukalu Ave Pannende,**
**Raamonoyi Chenullara**

**Raamonoyi Chenullara,**
**Mukku pullala vale munumu erpade,**
**Raamonoyi Chenullara**

రామనోయి చెన్నులారా,
మూడు ఆకులు జొన్న నాలుగాకులు లేసే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
నాలుగు ఆకుల జొన్న ఐదాకులు లేసే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా.
ఐదు ఆకుల జొన్న ఆరాకులు లేసే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా.
ఆరు ఆకుల జొన్న ఏడాకులు లేసే,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
ఏడు ఆకుల జొన్న ఎడబచ్చునాయె,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
కాపిల్ల పంగాయే కాకులు ఆలేనాయె,
రామనోయి చెన్నులారా.

రామనోయి చెన్నులారా,
పిడికిల జొన్నయె పిట్టలు ఆలేనాయె,
రామనోయి చెన్నులారా.

**Raamonoyi Chenullara,**
**Moodu Aakula Jonna Nalugaakulu Lese,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara,**
**Nalugu Aakula Jonna Aidhaakulu Lese,**
**Raamonoyi Chenullara**

**Raamonoyi Chenullara,**
**Aidhu Aakula Jonna Araakulu Lese,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara,**
**Aaru Aakula Jonna Edaakulu Lese,**
**Raamonoyi Chenullara**

**Raamonoyi Chenullara,**
**Edu Aakula Jonna Yedabanchanaye,**
**Raamonoyi Chenullara**

**Raamonoyi Chenullara,**
**Kaapilla Pangaaye Kakula Alenaye,**
**Raamonoyi Chenullara.**

**Raamonoyi Chenullara,**
**Pidikela Jonnaaye Pittalu Alanaaye,**
**Raamonoyi Chenullara.**

రామనోయి చెన్నులారా,
చేనుకి పిట్టలు చెలరేగినాయె,
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Senu ki Pittalu Chelareginaye,
Raamonoyi Chenullara.

రామనోయి చెన్నులారా,
నిమ్మలు కొట్టే నీడల ఏసీన్రే,
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Nimmalu Kotti Needalesinre,
Raamonoyi Chenullara.

రామనోయి చెన్నులారా,
మర్రీలు కొట్టేసి మంచలే ఏసీన్రే,
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Marrilu Kottesi Manchaalesinre,
Raamonoyi Chenullara.

రామనోయి చెన్నులారా,
డాకాలు కొట్టేసి డాల్లే ఏసీన్రే,
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Daakalu Kottesi Dhade Kattinre,
Raamonoyi Chenullara

రామనోయి చెన్నులారా,
మేడీలు కొట్టిన్రు మెట్లే కట్టిన్రే,
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Medilu Kottinru Metle Kattinre,
Raamonoyi Chenullara

రామనోయి చెన్నులారా,
అమ్మ ఓయమ్మ నను కన్న తల్లి
రామనోయి చెన్నులారా.

Raamonoyi Chenullara,
Ammala Oyamma Nanu Kanna Thalli,
Raamonoyi Chenullara.

## English Translation

O Friends of Rama,
Look at the black clouds forming in the sky,

O Friends of Rama,
Kamanna has sowed jowar after tilling,

O Friends of Rama,
Thousands of seed drills to sow are out,

O Friends of Rama,
A dozen levellers to harrow are here,

O Friends of Rama,
The saplings look beautiful like small nosepins,

O Friends of Rama,
The three leaves sorghum stalk grew to four leaves,

O Friends of Rama,
The four leaves sorghum stalk grew to five leaves,

O Friends of Rama,
The five leaves sorghum stalk grew to six leaves,

O Friends of Rama,
The six leaves sorghum stalk grew to seven leaves,

O Friends of Rama,
The seven leaves sorghum is ripening,

O Friends of Rama,
The panicle is just coming out and crows have loomed over

O Friends of Rama,
The panicle has grown to fist-size and invited birds

O Friends of Rama,
Birds have flocked the farm,

O Friends of Rama,
The lemon tree was cut to lay thatches,

O Friends of Rama,
The Banyan tree was cut to make wood cots,

O Friends of Rama,
The beech tree was cut to make fences,

O Friends of Rama,
The fig tree wood was used to build ladders,

O Friends of Rama,
Salute to the mother who raised me!

# #15 Vaana Vaanalanta

**Vocals:** Pentamma, Chandramma, Kamalamma and Poolamma from Bidakanne village.

**ABOUT THE SONG:** *In semi-arid regions where presence of perennial rivers or large freshwater bodies are scarce, communities are entirely dependent on rainfall for their irrigation and recharge of groundwater, ponds and lakes etc. The song is a grim description of a household in a drought. It begins with a stanza that shows how all hopes are on the monsoons, evoking the images of tiny mango and tamarind fruits whose growth has been stunted due to lack of rains. This image of tiny fruits is conjured repeatedly in the song, as if the women are singing to them on how they share a similar state of hope in face of scarcity. The women expression frustration about how their seeds, saplings, and sickles are being wasted in the drought. They end the song expressing despair about how the drought has made basic staple foods like rotis, water, and rice an expensive luxury to consume.*

| Telugu Transcription | English Transcription |
|---|---|
| వాన వానలంట వలతేరుతాయే<br>ఒమ్న కాయలు, గోబిల్లు. (×2) | **Vaana Vaanalanta Valatheruthaye,<br>Omna Kaayalu, Gobillu.** |
| వాన కాలం బోయి ఏడేండ్ల దినమే<br>ఒమ్న కాయలు, గోబిల్లు. (×2) | **Vaana Kalam Boyi Edendla Diname,<br>Omna Kaayalu, Gobillu.** |
| ఇంట్లో ఉన్న విత్తనాలు మన్నులో పోసిన్రే,<br>ఒమ్న కాయలు, గోబిల్లు. (×2) | **Intlunna Vitthanaalu Manlo Posinre,<br>Omna Kaayalu, Gobillu.** |
| వాన వానలంట వలతేరుతాయే<br>ఒమ్న కాయలు, గోబిల్లు. (×2) | **Vaana Vaanalanta Valatheruthaye,<br>Omna Kaayalu, Gobillu.** |
| మొలిసెటి మొలకలు మొగ్గ సిలినాయె,<br>ఒమ్న కాయలు, గోబిల్లు. (×2) | **Moliseti Molakalu Mogga Silinaye,<br>Omna Kaayalu, Gobillu.** |
| కలిసెటి కలవర్లు మూలకే పాడే,<br>ఒమ్న కాయలు, గోబిల్లు (×2) | **Kaliseti Kalavarlu Moolake Paade,<br>Omna Kaayalu, Gobillu.** |

కోసేటి కొడవండ్లు మూలకే పాడే,
ఒమ్న కాయలు, గోబిల్లు (×2)

Koseti Kodavandlu Moolaki Paade,
Omna Kaayalu, Gobillu.

వాన వానలంట వలతేరుతాయే
ఒమ్న కాయలు, గోబిల్లు. (×2)

Vaana Vaanalanta Valateruthaye,
Omna Kaayalu, Gobillu.

కాలం పోయినాదే కరువు ఒచ్చినాదే,
ఒమ్న కాయలు, గోబిల్లు. (×2)

Kaalam Poyinadi Karuvochinade,
Omna Kaayalu, Gobillu.

రొట్టెలు మాకోక ఖజ్జం అయినాయె,
ఒమ్న కాయలు, గోబిల్లు. (×2)

Rottelu Maakoka Khajjam Ayinaye,
Omna Kaayalu, Gobillu.

అన్నాలు మాకోక తేనెలు అయినాయె,
ఒమ్న కాయలు, గోబిల్లు. (×2)

Annalu Maakoka Thenelu Ayinaye,
Omna Kaayalu, Gobillu.

నీళ్ళు మాకోక పాలే అయినాయె,
ఒమ్న కాయలు, గోబిల్లు. (×2)

Neellunu Maakoka Paale Ayinaye,
Omna Kaayalu, Gobillu.

వాన వానలంట వలతేరుతాయే
ఒమ్న కాయలు, గోబిల్లు (×2)

Vaana Vaanalanta Valatheruthaye,
Omna Kaayalu, Gobillu.

ముంతేడు నీళ్లకు ముక్కెర అమ్ముకునే,
ఒమ్న కాయలు, గోబిల్లు (×2)

Muthedu Neellaku Mukkera Ammukune,
Omna Kaayalu, Gobillu.

## English Translation

The hopes are for rains,
The Mango buds and tamarind pods await.

Seven years have passed since monsoon,
The Mango buds and tamarind pods await.

Household seeds have been thrown into the soil,
The Mango buds and tamarind pods await.

The hopes are for rains,
The Mango buds and tamarind pods await.

The sprout saplings have dried up,
The Mango buds and tamarind pods await.

The weeding sickles are rusting in a corner,
The Mango buds and tamarind pods await.

The harvest sickles are rusting in a corner,
The Mango buds and tamarind pods await.

The hopes are for rains,
The Mango buds and tamarind pods await.

Monsoon is gone, Droughts are here,
The Mango buds and tamarind pods await.

Rotis have become date palms for us,
The Mango buds and tamarind pods await.

Rice has become honey for us,
The Mango buds and tamarind pods await.

Water has become milk for us,
The Mango buds and tamarind pods await.

Sold a nose ring for a glass of water,
The Mango buds and tamarind pods await.

# #16 Laali Laali

**Vocals:** K. Mogulamma, Potpalle Sundaramma, J.Chandramma, Reijinthal Kamalamma, M. Chandramma, B. Lakshmamma, N.Narasamma & M. Kavitha

**ABOUT THE SONG:** *Laali Laali is a sweet lullaby that women sing to their dear crops. 'Laali' is a Telugu word used in lullabies to induce peaceful sleep to babies. The mother in the song is considered as the Mother Earth where these crops are grown and nourished. The song personifies various crops with their characteristic traits and sings them to sleep.*

## Telugu Transcription

లాలి లాలి లాలమ్మ లాలి,
లాలి లాలి లాలమ్మ లాలి,
లాలని పాడరే మంచి పంటలకు జో జో,

రోహిణి లో పెట్టెటి కొర్ర పంటలు,
రోహిణి లో పెట్టెటి కొర్ర పంటలు,
వానకు పండేటి పజ్జొన్న పంట జో జో.

సత్యం కు పండేటి సాయిజొన్న పంట,
సత్యం కు పండేటి సాయిజొన్న పంట,
గాలికి పండేటి శనిగాల పంటకు జో జో.

పుట్టు విత్తనం కొందు? పువ్వులు కొందు?
పుట్టు విత్తనం కొందు? పువ్వులు కొందు?
భూ తల్లి లక్ష్మమ్మ ఒస్తాది ఉరుకోండు జో జో.

తొగరి పంట కొందు? అనుములు కొందు?
తొగరి పంట కొందు? అనుములు కొందు?
భూతల్లి మీయమ్మ బలమునిస్తది జో జో.

బంగారు పంటల పగడి ఉయ్యాల,
బంగారు పంటల పగడి ఉయ్యాల,
కన్నతల్లి లక్ష్మమ్మ ఒస్తాది ఉరుకోండు జో జో

## English Transcription

**Laali Laali Laalamma Laali,**
**Laali Laali Laalamma Laali,**
**Laalani Paadare Manchi Pantalaku Jo Jo.**

**Rohni lo Petteti Korra Pantalu,**
**Rohni lo Petteti Korra Pantalu,**
**Vaanaki Pandeti Pajjona Pantaku Jo Jo**

**Sathyam ku Pandeti Saijonna Panta,**
**Sathyam ku Pandeti Saijonna Panta,**
**Gaali ki Pandeti Saniga Pantaku Jo Jo.**

**Puttu Vithanamu Kondhu? Puvvulu Kondhu?**
**Puttu Vithanamu Kondhu? Puvvulu Kondhu?**
**Bhoothalli Lakshmama Ostadi Urukondu Jo Jo.**

**Togari Pantalu Kondhu? Anumulu Kondhu?**
**Togari Pantalu Kondhu? Anumulu Kondhu?**
**Bhoothalli Meeyamma Balamunu Istadi Jo Jo.**

**Bangaru Pantala Pagadi Ooyala,**
**Bangaru Pantala Pagadi Ooyala,**
**Kannathalli Lakshmama Ostadi Urukondu Jo Jo.**

## *English Translation*

Hush Hush, Dear,
Hush Hush, Dear,
Sing lullabies for the good crops!

The foxtail millets sown in Rohni,
Yellow Sorghum grown in rains, Hush Hush.

Winter Sorghum that can grow by itself,
Chickpea that grows just by the air, Hush Hush.

Should I get new seeds? Should I get the flowers?
Mother Earth will be here, Calm down, Hush Hush

Should I get pigeonpea? Should I get dolichoes?
Mother Earth will give strength, Hush Hush.

Cradle of pearls for the golden crops,
The mother of riches will be here, Hush Hush.





# Stories from the Farm

# #1 The Tale of Basappa

**Narrated by: B.Lakshmamma**

ఒక ఊళ్లో గోల్లోళ్ళు ఉండేవాళ్లు. అయితే వాళ్ళకు నలుగురు కొడుకులు ఉన్నారు. వాళ్ళు మంచిగానే వ్యవసాయం చేస్కునేవాళ్లు. మంచిగానే సంసారం నడిపించుకుంటున్నారు. ఆ నలుగురు కొడుకులలో చిన్న కొడుకు పుట్టినప్పటి నుంచి వాళ్ళకు బాగా కలిసి వచ్చింది. మంచి పంట దిగుబడి వచ్చేది. ఇలా ఉండటం వల్ల అ ఇంట్లోళ్ళు ఆ చిన్న కొడుకు మాట వింటే మంచిగుంటది, కలిసి వస్తది అని అనుకున్నారు. వాళ్ళ తల్లిదండ్రులు, అన్నదమ్ములు, ఆ చిన్న అతని మాట వినే వాళ్ళు. ఆ చిన్న కొడుకు పేరే “బసప్ప”.

బసప్ప ముగ్గురు అన్నలకు పెళ్ళిళ్లు అయినాయి. వాళ్ళు ముగ్గురు పొలం పనులు చేసేటోళ్ళు. ఒక అన్న అడవి పని, ఇంకొక అన్న ఆరికేకొట్టుడు, గేదెలు బర్రెలు మేపుడు, నడుమతని నీళ్ళు మేత తెచ్చుడు, ఇట్ల ఇవ్వన్ని పనులు చేస్తుండే. బసప్ప కారబారు చేసేటోడు. ఇక అతని మాటలే వినుకుంటా, తల్లి తండ్రులు కూడా అలా అతన్నే వినేవారు. ఆ అన్నదమ్ములు అందరికి ఒక్కొకలకు పెళ్ళిళ్లు కూడా అయినాక, ఆడ పిల్లలు కూడా చేనులో పనులు చేసుకొంటు అందరూ రైతులుగా మంచిగా ఉండేవాళ్లు.

ఇలా ఉండగా ఒకనాడు బసప్పకు పెళ్ళి చేసారు. ఆయన భార్య పేరు మహాదేవి. బసప్ప చెప్పిన మాటలు వినుకుంటానే ముగ్గురూ పని చేస్తుండె. బసప్ప ఇంకా తన భార్య మాత్రం ఇంట్లనే ఉండేటోళ్ళు. ఇగ సంసారం ఇట్ల నడుస్తుండగా ఒక రోజు ముగ్గురు యారండ్లు చేను కాడ తింటూ బసప్ప, భార్య గురించి “ఇంకెన్ని ఎండ్లు మనమే అన్ని పనులు చెయ్యాలె? పొలం పనులు, ఇంటి కాడ పనులు, అన్ని మనమే చేస్తున్నాము. చిన్న కోడలు నీళ్ళు తీస్కొచ్చిన్నా, బట్టలు ఉతికినా, అలిసిపోతుందని అత్త అనబట్టె. మనమే రాశులు చెయ్యాలి, పంట కొయ్యలే, కలుపు తియ్యాలె. చిన్న కొడుకు, కోడలు పొద్ద అస్తమానం ఇంటి కాడనే ఉండబట్టిరి. మనము అలాగ్ అయిదం.” అని మాట్లాడుకున్నారు.

ఇట్లనే వాళ్ళ మొగోళ్ళతో మాట్లాడతారు “ఎంత కాలం తమ్ముడు తమ్ముడు అని అతని మాటనే వింటారు? మనమే పనులు చేస్తాము.” అన్నారు. అయితే అన్నలు “ మనము మహాదేవికి పని చెప్పాలె. బట్టలు ఉతకమని చెప్పాలె. సోమవారం పొద్దున్నే మనము నాష్ట చేసుకొని పొలానికి పోదాం. ఈడ పొలంల కలుపు పని అయితది, ఇంటికాడ పని కూడ అయితది.” అంటారు.

పొద్దున్నే అందరూ స్నానం చేసి పొంగానే మహాదేవి బట్టలు ఉతుకతది. బసప్ప నీళ్ళు తెస్తాడు. ఇట్ల అయితున్న కూడా రెండు మూడు రోజులకు మళ్లీ మిగిలిన కోడళ్ళు “మనం వేరు అవుదాము, ఇంకెన్ని రోజులని వుంటాం?” అని వాళ్ళ మొగుళ్ళ దగ్గర అంటారు. ఇగ ఒక రోజు సాయంత్రం ముగ్గురు

కొడుకులు, వాళ్ళ తండ్రి దగ్గర వేర్పాటు అయితం అని చెప్తారు. రేపు అన్ని పంచుకుందాము – మనకి భూమి, ధాన్యం అన్నీ ఇంట్లోనే వున్నాయి." అంటారు. మరి రేపు పంచుకోవడానికి ఎవర్ని పిలుద్దాం అనుకున్నప్పుడు, బసప్ప "ఎవర్నో పిలువుడు ఎందుకు? మనమే నలుగురం ఉన్నాము. ఇన్ని రోజులు మీరు నేను చెప్పినట్టు విన్నారు. మీరు పెద్దవాళ్ళు, ఇప్పుడు మీరు చెప్పినట్టు నేను వింటాను. మీరు నాకు ఏ భూమి ఇచ్చినా, ఏ ఇళ్లు ఇచ్చినా సరే తీస్కుంటా" అని అంటాడు. వాళ్ళ భార్య కూడా ఏమనదు.

ఇగ తర్వాత రోజు పొద్దున అన్ని ఇంటి ముందు వాకిట్లో తెచ్చి పెట్టి పంచుతారు. కదువలు, బొసన్లు, ముంతలు, పప్పులు, జొన్నలు, అన్ని నలుగురూ పంచుకుంటారు. ఇగ బసప్పకు వాగు బొందు చేను ఇస్తారు. "ఆ వాగు బొందు చేను పునాసకు పంట ఇయ్యదు. రబీకి మాత్రమే పంట బాగ ఇస్తది. నేను రబీ లోనే  పంటలు పెట్టుకుంటా" అని బొసప్ప అనుకుంటాడు.

రబీ పంట మస్త్ ఐతది. ఇతను రబీ పంట కొట్టుకుని, జొన్నలు పెడతాడు. మిగతా అన్నదమ్ములు పునాస, రబీ రెండుసార్లు పంటలు పెట్టుకున్నారు. బసప్ప రబీలోఅన్ని రకాల పంటలు – లంకలు, కుసుములు, అవిశలు, జొన్నలు, గోధుమలు పెడ్తాడు. పంట మస్తు వస్తది. ఉన్న దాంట్లో కూడా దానాలు చేస్తాడు. అన్నదమ్ములు అతన్ని వేరు చేసిన ఉన్న రెండు ఎకరాలలోనే బసప్ప అన్నీ పంటలు పెట్టి మంచిగా ఉంటాడు.

కాపిల్లు అయినప్పుడు చేనుకి పిట్టలు ఎక్కువ వచ్చేవి.ఎంత తరిమినా వస్తుండే. ఎట్ల చెయ్యాలె అని అనుకుంటుండగ, ఇగ అవి వాటికి ఇష్టమొచ్చినన్ని బుక్కని,మనకి బర్కతు అయితది అని వచ్చిన పిట్టలను ఏం అనకపోతుండె. పిట్టలు వాగ్బందు చేనుకి ఒచ్చి  వాగుల నీళ్ళు తాగుతాయి, చేనులో పంటలను బుక్కుతాయి. అతని భార్య చెట్టు కింద కుసోనీ పంటలు చూసేదీ.ఆమె కూడా పిట్టలను ఏమి అనలేదు. వాటికి కొట్టుడు ఏమి లేదు.

ఇక రాశులు చేయాలి అన్నప్పుడు చేనుకు మాదిగోళ్లను పిలుస్తాడు. నాగమ్మ, వాళ్ళ బిడ్డ ఒచ్చి జొన్న పీకబట్టిరి. ఇగ ఆ తల్లి బిడ్డలు జొన్నలు కోసేసి, కట్టగట్టి కల్లం చేస్తారు. "మీకు కూలి ఇయ్యాలా? పైసలు ఇయ్యాలా? యెన్ను ఐతే తిన్నయి పిట్టలు" అని బసప్ప అంటే "లేదు యెన్ను ఇస్తేనే బాగుంటది" అని నాగమ్మ జొన్న ఎన్నులే తీసుకుంటది. బసప్ప మంచిగా వాళ్ళకి జొన్నలే ఇస్తాడు, కుంచలో సగం ఏస్తాడు.

ఇక వీళ్ళు పొద్దుమూకి పొయ్యి జొన్నలు కొడ్తారు. నాలుగైదు అడ్లు వచ్చినాయి. ఇక కొట్టిన కొద్దీ జొన్నలు రాలబట్టె.  బసప్పది చిన్నపటి సంధి మంచి గుణమే కదా, దానం కూడా చేస్తాడు కాబట్టి భక్తి వలన ఇట్లా అయిందేమో అనుకుంటారు. మనకి పుట్టెడు రాశి ఐతది. తిననికీ కూడా మంచిగా ఉంటది అని వాళ్ళు ఆనందపడతారు .

ఇగ మిగిలిన ముగ్గురు అన్నదమ్ములు ఇదంతా చూసి "బసప్ప పంట బాగున్నది. పిట్టలు తిని పోయినా సరే పంట మంచిగానే వస్తుంది. మనము పునాస, రబి రెండు పంటలు వేసినా సరే అంత ఘానం వస్తలేదు. ఇన్ని రోజులు బసప్ప కుసోని చెప్పిన రోజులు మంచిగా ఉండె. కానీ ఇప్పుడు వేరు అయిదం అన్నాక మాత్రం మంచిగాలేము" అనబట్టిరి.

అట్ల అతనికి రెండెకరాల చేనుల కొడితే శనిగలు, కనుమలు, జొన్నలు, ఆవాలు, గోధుమ, శెరిసెనగ, లంక, బట్టగాళ్లు అన్నీ తిననికి అయినాయి. అంటే మనసు సమాధానం ఉండాలె అన్నట్టు. రైతులు అందరం పనిచేస్తాం అంటే కాదు, ఎంత మనసు పెట్టిచేస్తే అంత మంచిది.

## *English Translation*

**Once upon a time there was a family in a village. They were pastoralists and were engaged in farming. The family has four sons. Among them, the youngest son was treated as a blessing for the family because they were graced with good wealth since his birth. They treated him with great respect and listened to his advice on all matters. This youngest son was named Basappa.**

**One by one, the elder brothers of Basappa got married. They did different tasks in the farm and house - tilling, fetching water, gathering firewood, looking after livestock etc. Basappa guided everyone including the parents in the family. Eventually, he too got married to a woman named Mahadevi. The brothers and parents showered lots of love on Basappa and his wife. They respected his decisions on farm and household.**

**One day, the three daughters-in-law of the elder brothers gathered together at their farm and discussed how they do all the work while Basappa and his wife simply rested at home. "How long should we do all the work? Mahadevi does not do any work. She does not fetch water. She does not wash clothes. Mother-in-law cribs about how Mahadevi will get tired even if she does the smallest tasks. We should all get separated." they discuss among themselves.**

**The co-sisters convey their misgivings to their husbands. The brothers suggest that they ask Mahadevi to start working on household chores. "On Monday, we will go early to the farm and start weeding. Ask Mahadevi to wash clothes. We can take care of all tasks in this way" they suggest. On the suggested day, they get ready and leave to farm early. Mahadevi washes all clothes and Basappa fetches water. Despite this, after a couple of days, the co-sisters bring up separation again to their husbands. They concede and approach their parents.**

**The three brothers state that they want to divide the household assets among themselves so they can restart their lives individually. "We have land, grains, livestock and few cookware. How do we divide them? Who should we invite" they posed to Basappa and their parents. Basappa replied "That is not necessary. You are all older to me. Yet, you have listened to me so far. However, you can**

make the decisions now and I will follow. I will take whatever is given to me."

The next morning, all their household items were placed in front of their porch. Pulses, Sorghum, Tools, Cookware, Furniture were all distributed among themselves. Basappa was allotted a plot adjacent to a stream. The plot could not support crops during the monsoon crop season and is suitable only for winter cropping. Basappa agreed to live on it.

The winter blesses Basappa with a bounty. It looked full with a variety of crops like Sorghum, Chickpea, Flax Seeds and Safflower. While the rest of the brothers cultivated for both seasons, Basappa could farm only for one season. Yet, he was happy with how the crops turned out to be. Within his means, he was still donating whatever he could to those who were in need.

After the pannicles started to grow, Basappa's farm attracted flocks of birds who would eat the grains from the cob. Despite his best efforts to drive them away, they would return. Eventually, he accepted that birds can eat as much as they needed and that he will harvest whatever is left of it. He built small bird houses on the trees for them. The birds drank from the stream and ate the seeds on the cobs.

When it was time to harvest, Basappa invited farm workers as his family would not work for him. Nagamma, a farm woman and her son cut the crops, bundled them and laid them out. After they were done working, Basappa asked whether they would like grains or money for their work. Nagamma replied that she would like the grains and was given Sorghum panicles for her work.

The next morning, Nagamma and her son begin to thresh the sorghum. They reaped 20-25 kgs of grain. However, they realize that the crops were reaping as much grain as they were threshing. Nagamma and her son were amazed at the sight. "Basappa has been a humble man from his childhood with a generous heart. He has done only good for everybody. Even when the birds troubled him, he let them feast on his crops with a big heart. God seems to have blessed him for all his kindness despite the hardships he faced. Now, we can have enough grain for our household and can also sell" they thought.

Basappa's brothers were equally stunned at his harvest. They reproached themselves that when they listened to Basappa, everything was going well with them. "We separated from him. Despite this, he worked hard on his farm and got a great harvest. We have planted crops for both seasons but our harvest is not as great. We should have never parted ways." they thought.

Basappa has not given up any of his generosity despite his hardships. He remained a steadily principled man in both prosperity and misfortune. He works honestly and heartfully on his limited resources. When somebody works with a pure heart, they will definitely be rewarded for their efforts.

# #2 The Story of a Rain

**Narrated by: Edakulappaly Narsamma**

వాన వచ్చే వంకలు పారే,
బుగా వచ్చే తిరిగి చూసే,
కప్ప వచే బెక్ బెక్ అనే,
పిల్లలు వచ్చి ఆటల ఆడిరి.

వాన అంటే మస్తు వాన పడుతుంది. ఇండ్లల్ల ఉన్న విత్తనాలుని వ్యవసాయం చేసేటోళ్ళు అవి మెత్తు గుల్లల నుండి పీకు కొని చేన్ల పెడ్తారు. చేన్ల పెట్టినంక ఇక వర్షం ఏమిపడదు. ఒక పదిహేను రోజుల అయినా వర్షంపడదు. వ్యవసాయం చేసే వాళ్ళు అందరూ కూసొని మాట్లాడుకుంటారు.

ఇప్పుడు వర్షం లేదు. ఇప్పుడు మన దగ్గర ఉన్న విత్తనాలని భూమిలో పెడితిమి. మళ్ల వాన పడితే ఏం పెట్టాలని అందరూ ఆలోచించుకుంట కూసుంటారు. కూసుంటే అప్పుడు పెద్దమనుషులు ఏమంటారంటే "ఆలోచిస్తే పనులు కావు. మనం ఒక ఆట ఆడాలె" అని నిర్ణయించుకొని ఒక కప్పను పట్టుకొస్తారు. ఆ కప్పకు పసుపు రుద్ది స్నానం చేసి దాన్ని రోకలికి కడుతారు. రోకల్ని కూడా కడుగుతారు. కప్పకు రోకలి కనిపించకుండ దానినిండా వేపాకు కడ్తారు. కట్టి ఇద్దరు పిల్లల్ని, ఇక్కడ ఒకర్ని, అక్కడ ఒకర్ని, వాళ్ళు స్నానం చేసి కప్పును పట్టుకుంటరు. అయితే వాళ్ళ వెంబడి 7-8 మంది ఉంటారు. 5 రోజులు వాళ్ళు పాటలు పాడారు. పాడుకుంటా ఊరంతా తిరుగుతారు. వ్యవసాయం చేసేటోల్లంత ఏముంటే అది - జొన్నలుగాని, బియ్యంగాని, బెల్లంగాని, ఏముంటే అది - కారం, మంచి నూనె, తోచినంత ఇస్తారు.

ఐతే5 రోజులుఐన తర్వాత పెద్ద తట్టెకడ్తారు- గంగమ్మతట్టె. కట్టి దాన్ని తిస్కోని అ తెచ్చిన విత్తనాలని ఇసురు కొచ్చి ఊరంత కలిసి పాయసం చేసి, ఆ తెట్టకు మంచిగా పువ్వులు ఏసి, అందులో 5 దట్టలు చేసి, కూడా దాన్ని తీస్కోని, అందరు డప్పు కొట్టుకుంట వాగుకాడ బాయి దెగ్గరికి పోతారు. వాగు దగ్గర పోయి, అ తట్టెను ఇడిసి మళ్ళా వెనకకు మర్లి వస్తుండగా, మస్తు వానపడ్డది. అప్పుడు పిల్లలు, పెద్దలు అందరు నానిపోయి వస్తారు. అప్పుడు మనం చేసిన పండుగకు, ఇదంతా కష్టపడి చేసినందుకు మనకు మస్తు కుష్ అయినాది. ఇంకో సంవత్సరం వరకు కూడా మంచిగా బతకొచ్చు మనం ఈ పంటలు పెట్టుకొని అని ఉద్దేశం.

ఉరుముకుంట మెరుముకుంట వాన ఒచ్చింది
వాగులు చెరువులు నిండినాయి
కప్పలు చేపలు వచ్చినాయి
అందరం పోయి చూద్దాము!

## English Translation

***Rain is here and it flows in bends,***
***The monsoon bug is here and it looks back,***
***The frog is here and it croaks,***
***The children are here and they play.***

It rained quite intensely. Considering it the right time, all farmers in the village took out the seeds they have saved from their houses and sowed them in their fields. However, after they sow, the rain is not in sight anymore. A fortnight passes but there seems to be no signs. The village gathered together to discuss these rains and what to do about it.

Farmers lamented about how they sowed two weeks ago but there are no sprouts in their fields. The village elder then intervened that "It is no use to just talk, actions matter. We need to appease the rain gods." they suggested. As per their old rituals, they brought a frog, bathed it with turmeric and tied it to a long pestle. The pestle is also washed and neem leaves are tied around it. It is paraded around with 7-8 villagers behind it for five days. Villagers offer several grains, pulses, jaggery, rice, or whatever they could during this ritual.

After five days, they build a special raft dedicated to 'Gangamma', the goddess of rivers. The grains collected were used to make sweet offerings. The raft was also decorated with several flowers. Together, they take the raft to a nearby stream amidst the sounds of hand drums to celebrate the offering ritual. The raft, loaded with special sweets and flowers is left into the stream and the villager return to their home. While they were walking back, it started to drizzle and soon the rains poured on. The villager felt happy that their efforts succeeded and that they could satisfy the gods of nature.

***The rain is here with thunders and lightnings,***
***The streams and lakes are full,***
***The frogs and fish are out,***
***Let us all go and watch them.***

# #3 Nagappas Tale

**Narrated by: 'General' Narasamma**

ఒక ఊర్ల నాగప్ప అని అతను ఉండే. వాళ్ళు ఇద్దరు ఆలుమొగలు. వాళ్ళకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు బిడ్డెలు ఉండే. అయితే నాగప్పకు తోడెం భూమి. అది గట్టి భూమి, రాళ్ళు భూమి. ఈ పనికిరాని భూమితో ఏం చేద్దును? అని ఆలోచన చేసిండు. ఒకతని దగ్గర ఒక ఆవు పాలికు (కౌలు) తీస్కోని దాన్ని మేపుకొని, పిల్లల్ని పోషించుకుంట బతుకుతాడు. అప్పుడే ఆ ఆవు ఈనింది. ఒక మొగ దూడెను పెట్టింది. మొగ దూడను పెట్టెసరికి అతనికి ఒక ఆలోచన వచ్చింది " అరే ఈ ఆవు కోల్యాగను పెట్టింది, దీన్ని నేను పెంచుకుంటూ పోతే ఒక ఎద్దు ఐతది. అప్పో సొప్పో చేసి దీనికి ఇంకో ఒక జత చేస్కుందాం. మంచిగా బతకొచ్చు" అనుకున్నడు.

ఇగ ఆ కొల్యాగ ఎద్దయింది. ఇప్పుడు నాకు ఒక ఎద్దు అయినది, ఆవు అయినది – దీనికి ఇంకొక ఎద్దును జోడు చేస్కుంటాను, మంచిగా బతుకుదెరువు అయితది అనుకున్నాడు. ఆ ఎద్దును, ఆవును చేనుకు పట్టుకొంటా, పని చేస్కుంటా, అట్ల నడిపించుకున్నాడు.

అయితే కొన్ని పైసలు ఎనకబడ్డాయి. ఇగ వాళ్ళని వీళ్ళని అడిగి ఇంకొన్ని పైసలు సుద్రాయించుకుండు. ఒక ఎద్దు కొన్నాడు. దీనితో అతనికి రెండు ఎడ్లు, ఒక ఆవైయింది.

ఇక పని మొదలు కావాలి కదా. అప్పుడు ఒక పటేల్ కాడికి పోయి. "పటేలా మీ వోరం మీద ఒక తుమ్మ చెట్టు ఉంది. ఆ తుమ్మ చెట్టును కొట్టుకొని గొర్రు, గుంటుకు లాంటి పని ముట్లు చేసుకుంట" అని అడిగిండు. ఎప్పటికీ పని చేసేటోనికి ఒద్దు అనరాదు కాబట్టి అతడు సరేర చేస్కోని బతుకు పో అన్నాడు.

అనేటాల్లకు ఆ చేను కాడికి పోయి, తుమ్మ చెట్టును చూసి, దాన్ని మంచిగా నరికేసుకొని, పనికొచ్చే లాగా చేస్కొని, వడ్లోడు దగ్గరకి తీస్కోచిండు. "దీంట్లో నాకొక నాగలి, గొర్రు, గుంటుక చేసియ్యి" అన్నాడు. ఇక వడ్లోడు అన్నీ చేసి పెట్టి ఇచ్చినాడు.

ఇక ఇదంతా అయ్యి అతనికి రెండు ఎడ్లయినయి, ఒక ఆవైయింది, నాగలయింది, గొర్రయింది, గుంటుకైంది. ఇగ మెల్లమెల్లగా అందరు అరికె దున్ననికి ఇతన్ని పిల్వ వట్టిండ్రు. కష్టపడి పని చేస్తాడు, పేయి దాచుకోడు అని అందరు పనికి పిలుస్తుండే. రొప్పేయనికే పిలుస్తుండ్రు, విత్తనం పెట్టనికి పిల్వవట్టిర్రి.

ఇగ ఆ కాలంల సదువు గిదువు ఏం లేదు. ఇక ఇంట్లో పెళ్ళాం, పిల్లలు అందరూ వెంట ఒచ్చి పని చేసేవాళ్ళు. మొగపిల్లలు తండ్రి ఎంబడి పని నేర్వనికే పోయింద్రు. ఆడ పిల్లలు తల్లితోని కల్వనికి పోయిద్రు. ఇగ అట్లనో ఇట్లనో, మంచిగా పని చేస్కోవట్టినారు. ఇట్లా కూలి, ఎడ్లకు మేత తెచ్చిరి.

ఇగ ఇంత చేను ఆయే కదా రాశి చేస్తే నెత్తి మీద ఎంతని మొస్తాము? ఎవరిని అడుగుతాము అని ఒక ఆలోచన వచ్చే. అందుకని ఒక బండి చేస్కుండు. ఇక ఒక్కొకటి అన్నీ చేస్కుంటా చేస్కుంటా ముందుకు పొయిండు. ఇక సాలు జడిగం, ముంత, లొట్ట లాంటి చిన్న చిన్న సమాన్లు కూడా తయారు చేసి ఒక పని మనిషి లాగ తయారైండు.

ఎవరి దగ్గరకు పోయిన ఇతన్ని పనికి పెట్టినారు. ఇతను కూడా మంచిగా పని చేస్కోవట్టినాడు. ఇక భూమి వునోళ్ళ కన్నా మంచిగా కావట్టినడు. ఎందుకంటే దున్ననికి పోతే పైసలు రావట్టినయి, రొప్పి యెదపెడ్తే పంట రూపంలో ధాన్యం రాబట్టే.

అయినా రెండెకరాలు పనికిరానివి అని ఇక బయట కూడా కౌలు తీస్కోని చేస్కొవట్టిండు. మంచి పంట ఒచ్చెసరికి ఇంటి నిండ గింజలయినాయి. చేను కలవాడు కన్నా చేస్కునే వానికి ఎక్కొస్తయన మాట. ఎందుకంటే నాలుగు చేన్లకిపోతారు. నాలుగు పంటల ధాన్యం ఒస్తది.

ఇగ మొగ పిల్లలేమొ తండ్రిలాగ పని చేయవట్టినారు, ఆడ పిల్లలు తల్లి లెక్క పని చేయవట్టినారు. ఇట్ల మెల్ల మెల్లగా పిల్లలు పెద్దగా కావట్టె. ఇల్లు మంచిగా చేస్కోవాలె, ఇప్పుడు పూరి గుడిసె ఉంది, ఇంత బండలను కప్పుకోవాలె అన్న ఆలోచన తోని, కొడుకులతో కలిసి బండ కప్పుకొని మంచిగా ఇల్లు చేస్కుండు.

ఇల్లు మంచిగైంది, బండి అయింది, రెండు ఎడ్లయినయి, ఒక ఆవున్నది, ఇక నాగలాయే, గొర్రయే, గుంటుకాయే, లొట్టాయయే, ముంతాయే, సాల్జడిగాయే, తాడు, తలుగు అన్ని అతని దగ్గరే అయినాయి. ఊరందరు ఎవరు పనిచేస్తే వాళ్ళని మాతానికి రా, మాతానికి రా అని అట్ల అతనికి ఒక పేరు అయ్యి ఒక పలుకుబడి పెరిగింది. ఇంటి నిండా గింజలు అయినాయి, మంచి తిండిలు తినబట్టిరి, ఆరోగ్యంగా ఉండిరి. ఇగ ఇట్లకూడ వుంటరనమాట. రెండెడ్లలు ఉన్న చేస్కునేటోని బతుకు ఉంటది. ఇక ఇవరముంటె ఇంటి ఎంటనే బతకొచ్చు.

## English Translation

Once upon a time, there was a man called Nagappa in a village. He and his wife had two sons and daughters. He had a barren soil land which was a rocky upland and did not lend much for cultivation. So, he borrowed a cow and began feeding it. Soon, the cow gave birth to a young calf and he began to think – "This cow gave birth to a male calf. If I keep raising it, it will become a bull. I will borrow some money and buy one more bull. Then, I will have a cow, pair of bulls, and a good livelihood."

After the calf grew into a bull, he borrowed money elsewhere and purchased another bull. With this livestock, he approached a landord and requested if he could chop the wood of the babul tree on the border of his farm. Since he has been working for a long time, the landlord agreed and let him cut the tree.

Nagappa gathered the wood and took it to a carpenter. He asked the carpenter to make a plough, seed drill and a cultivator. With this, he now has two bulls, and tools for farming. Slowly, everyone began to call him for ploughing, and he began to work extremely hard. People began to recognise his efforts and began to call him for other fam works like tilling and seed sowing.

Because there were no schools during that time, boys would accompany their father to learn the trade, while girls would accompany their mother for weeding. The family worked hard in the season to grow crops on their farm. Their crops soon reached harvesting stage. Nagappa thought he will need a cart to transport the produce as carrying the produce on shoulders or head will be difficult. He started to prepare his own cart with which he transported the harvest and other goods. In this way, he was an industrious worker who worked on whatever was needed.

Slowly, he started to become better than those who had land. He started to earn money from his labour and grains from his farm. He started lease lands around and began to grow varieties of crops. With these multiple farms, he started to harvest multiple crops and they provided good healthy food to his family.

As the kids started growing, Nagappa began to wonder that his house would be too small for the family. He gathered rocks and slabs with which he improved his house. Starting out as a small poor man, Nagappa began to own livestock, good land, farm tools, vehicle and a house.

Nagappa's labour earned him a lot of reputation and influence in his village and his community. He was the first one to be called when people had any work needed to be done for them. The story ends with a moral that, if you are resourceful, smart and can work hard, you can build a life for yourself with your own knowledge, labour and skills.

# #4 Golla Narsappas Son

**Narrated by: Motika Ashok.**

ఒక ఊర్ల గొల్ల నర్సప్ప అనే మనిషి ఉంటాడు. నర్సప్పకు ఇద్దరు కొడుకులు ఉంటారు. వాళ్ళ దగ్గర చాలా గొర్లు ఉంటాయి. అవి రోజు అడవి గట్టుకి తీస్కపోయి మేపుకొని వస్తాడు. గొర్లను తెచ్చిన ఆరు నెలలకి ఒక్కసారి ఏటికి తీస్కపోయి వాటికి ఉన్ని పెరుగుతుందని మంచిగా కడిగి దాన్ని కత్తరించి అవిటిని గొంగళ్ళు చేసేటోనికి అమ్ముతాడు. గొంగళ్ళకి చాలా పైసలు వస్తాయి. అట్లనే గొంగళ్ళు అమ్మి, గొర్లు మేపి, చాలా గొర్లు అయితాయి. ఇక ఇట్ల ధనవంతుడు అయిపోతాడు. ధనవంతుడు అయిన తర్వాత, నర్సప్ప ఇద్దరి కొడుకుల్లో చిన్నకొడుకు ఆస్తిపంచమని, నేను వేరు ఐపోతా అని తండ్రిని బాగా బాధపెడుతాడు. నర్సప్ప ఏమో కలిసి ఇట్లనే ధనవంతులం అయిదాం అంటే, అస్సలు వినకుండా తన ఆస్తి వాట కావాలని తండ్రితోని కొట్లాడుతాడు. ఇక ఇద్దరి కొడుకులకు సమానంగ ఆస్తిపంచుతాడు. ఒక్కొక్క కొడుకుకు 30 గొర్లు ఇస్తాడు. పెద్దకొడుకేమొ తండ్రి మాట వినుకుంటు గొర్లు మేపుకొంటా వాటిని పెంచుకుంటాడు. చిన్న కొడుకేమొ రోజు ఒక గొర్రెను అమ్మకుంటు, తాగుడు, తినుడు, చేస్తాడు అన్నమాట. అట్టచేస్కుంట చివరికి చిన్న కొడుకు దగ్గర ఒక గొర్రె కూడా మిగలదు. పెద్ద కొడుకు దగ్గరేమొ ఒక్కవంతుకు నాలుగువంతు గొర్లు అయితాయి. అతని దగ్గర 100 గోర్లు ఉంటాయి. తండ్రి చెప్పిన మాట వినుకుంటా ఆయన అట్లనే మంచిగ ధనవంతుడు అయితడు. అట్ల పెద్దలు చెప్పిన మాట, పెద్దల మాట వినాలి అనేది ఈ కథల ఉంది అన్న మాట.

## *English Translation*

Once upon a time, there lived a shepherd named Narasappa. He had two sons and many sheep. He leads them to grazing in the forest every day. Once in six months, he shears his sheep and gathers the wool. He sells this wool to a weaver who makes shawls and blankets. This fetches him a lot of money. Narsappa works more focused and begins to take care of sheep and obtain their wool periodically, earning a good sum of money.

As he begins to grow richer, the younger son demands his share of their property. Narsappa tries to convince them that they should be united and grow together. However, the younger son pesters for the sheep to be distributed. Narsappa gives in and he gave 30 sheep each to both of his sons. The elder son works together with father and with this advice, he grows his flock to a 100 sheep. On the other hand, the younger son sells the sheep one by one for his luxuries and vices. Soon he becomes poor as he sells all his sheep and can get money from nowhere.

The story concludes with a moral that listening to elders is important. Rather than selling your important resources for needless luxuries, it is wise to take care of them and grow them.










SONY








# Sounds of Soil

*Songs and Stories from Sangham Farms*

**సంఘం చేన్ల పాటలు - కథలు పుస్తకం**

Being a largely agrarian country, Most Indian men and women, spend a significant part of their lives working on farms and deeply value the benefits it provides to them to sustain and protect lives. Thus, agriculture is not only an occupation but indeed a way of life for farmers. It seeps into many other aspects beyond the material and finds its way into the art and culture of their communities.

Agricultural songs are a long tradition that energize farmers and also give a rhythm to their actions on the field. They promote a sense of solidarity and camaraderie around the work they do every day. However, most importantly, these songs are passed on along decades and even centuries, as a valuable tool of intergenerational transfer of indigenous knowledge and wisdom, especially for non-literate communities. For many generations, these songs were sung by farm laborers working on fields, and stories narrated by local story-telling communities, in vernacular languages and local dialects. These songs and tales are rich with valuable local knowledge on crops, seeds, soils, climate patterns, rituals and also values. This publication attempts to highlight few such songs and introduce them to larger audience, as a tribute to the enormous intellect, resilient culture and spirit of DDS Sangham women of Zahirabad region, Telangana.

